జ్వాల
# దశ
నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM
బుధవారం 13 05 2026
సంపుటి 1 సంచిక 170
పేజీలు : 04
PRGI No : TGTEL/25/A4195

విలేకరులు కావలెను

జ్వాల దశ నిజం.. నిర్భయంగా..

నిత్య నూతన ఒరవడితో నిజాలను నిర్భయంగా అందిస్తూ, ప్రత్యేకంగా వార్తా కథనాలను ఎప్పటికప్పుడు ప్రచురిస్తున్న జ్వాల దశ పత్రికలో భాగమయ్యేందుకు తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి ఆసక్తి గల అభ్యర్థులను ఆహ్వానిస్తున్నాము

జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్ | ఆర్.సీ. ఇన్చార్జులు | మండల రిపోర్టర్లు | క్రైమ్ రిపోర్టర్లు

7337 54 6647 (వాట్సాప్)



## ‘జైల్ మ్యూజియం’, ‘ఫీల్ ది జైల్’ ప్రారంభం

### చంచల్‌గూడ జైలు అధికారుల వినూత్న ప్రయోగం

**దశ, హైదరాబాద్:** సాధారణ ప్రజల కోసం చంచల్‌గూడ జైలు అధికారులు వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. జైలు ఆవరణలో ‘జైల్ మ్యూజియం’, ‘ఫీల్ ది జైల్’ పేరుతో ప్రత్యేక బ్లాక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ప్రారంభించారు. ఇప్పటికే గోవా, కోల్‌కతా వంటి ప్రాంతాల్లో జైలు మ్యూజియాలు ఉన్నాయి. తాజాగా హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలు కూడా ఈ జాబితాలో చేరింది. జైల్ మ్యూజియంలో జైలు చరిత్ర, ఉపయోగించిన పాత వస్తువులు, ఖైదీల జీవితం, శిక్షల విధానాలు వంటి అంశాలను ప్రదర్శించనున్నారు. ఇది విద్యార్థులు, పర్యాటకులు, సాధారణ ప్రజలకు జైలు వ్యవస్థ గురించి

..మిగతా 4వ పేజీలో →





### ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో

# నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చూసుకోవాలి**

**రైతుబజార్లు, ఫంక్షన్ హాల్స్‌ను ఎంగేజ్ చేసి ధాన్యాన్ని తరలించాలి**

**లారీల కొరత ఉంటే ట్రాక్టర్లు, ఇతర వాహనాలను వినియోగించాలి**

**జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ సీఎం రేవంత్ వార్నింగ్**

**దశ, హైదరాబాద్:** ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం.. జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోలు, వరి ధాన్యం సేకరణపై జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోళ్ల తీరును పరిశీలించాలని.. గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోడౌన్స్‌కు తరలించాలని అన్నారు. ధాన్యం లోడ్ తరలించేందుకు ఒప్పందం మేరకు సరిపడా లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లను ఉపేక్షించొద్దని.. అవసరమైతే అలాంటి వారిపై క్రిమినల్ కేసులకు వెనకాడవద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు. ధాన్యం తరలింపునకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉండేలా చూడాలని రవాణా శాఖ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు సరైన చర్యలు తీసుకోవాల్సిందే అని.. ప్రతి అధికారి జవాబుదారీతనంతో వ్యవహరించాల్సిందే అని తేల్చిచెప్పారు. నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపై చర్యలకు ప్రభుత్వం వెనకాడదని

..మిగతా 4వ పేజీలో →

### బినామీ పేరుతో లిక్కర్ షాపుల్లో

# భారీ కుంభకోణం

**ఎస్సీలకు కేటాయించిన లిక్కర్ షాపు ఎస్సీలకు కేటాయించిన లిక్కర్ షాపు బినామీ పేరుతో**

**రంగంలోకి ఐటీ అధికారులు**



**దశ, హైదరాబాద్:** నగరంలోని చందా నగర్‌లో ఎస్సీలకు కేటాయించిన లిక్కర్ షాపు బినామీ పేరుతో నడుపుతున్నట్లు ఐటీ శాఖ తాజాగా గుర్తించింది. ఈ నేపథ్యంలో తెలంగాణలో లిక్కర్ షాపుల్లో భారీ కుంభకోణం జరిగినట్లు ఐటీ శాఖ భావిస్తోంది. దాంతో రాష్ట్రంలో ఎస్సీలకు కేటాయించిన లిక్కర్ షాపులపై ఐటీ శాఖ దృష్టి సారించింది. దీంతో చందా నగర్ తరహాలో మల్కాజిగిరి, సరూర్ నగర్, యాదాద్రిలోని మద్యం షాపుల్లో ఈ కుంభకోణం జరిగినట్లు ఐటీ శాఖ కనుక్కొంది. ఎస్సీలకు రిజర్వ్ చేసిన లిక్కర్ షాపులను థర్డ్ పార్టీ ప్రైవేట్ వ్యక్తులు బయటి నుంచి అంతా తామై నడిపుతున్నట్లు ఐటీ శాఖ అధికారుల పరిశీలనలో వెల్లడైంది. ఈ దర్యాప్తులో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. లిక్కర్ షాపు కార్యకలాపాలు మొత్తం సిండికేట్ వ్యక్తులే పర్యవేక్షిస్తున్నట్లు ఐటీ శాఖ గుర్తించింది. పేరుకు మాత్రమే ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి లిక్కర్ షాపు యజమానిగా ఉన్నట్లు కనుక్కొంది. మద్యం షాపుల ద్వారా వచ్చే ఆదాయంపై ఇన్‌కమ్ ట్యాక్స్ కూడా ఫైల్ చేయలేదని ఐటీ శాఖ తన దర్యాప్తులో నిర్ధారించింది. మల్కాజిగిరిలో 20 రిజర్వ్డ్ లైసెన్స్ షాపుల్లో 10 బినామిలే

..మిగతా 4వ పేజీలో →



### రూ.50 కోట్లతో ఎస్.పి.రెడ్డి డెయిరీ

# భారీ ప్రాజెక్టు శ్రీకారం




**డైరెక్టర్లు సామ అనిత, సామ ప్రభాకర్ రెడ్డి వెల్లడి**

దశ, విజయవాడ,/ హైదరాబాద్ : ఎస్.పి.రెడ్డి డెయిరీ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 10 ఎకరాల విశాలమైన స్థలంలో 100,000 లీటర్ల సామర్థ్యంతో రూ.50 కోట్ల భారీ ప్రాజెక్టు శ్రీకారం చుట్టామని తెలంగాణ ప్రముఖ పారిశ్రామికవేత్త, పెద్ద అంబర్పేట్కు చెందిన ఎస్.పీ.రెడ్డి ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లు సామ అనిత, సామ ప్రభాకర్రెడ్డి తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లో డెయిరీ ఉత్పత్తులను విస్తరిస్తున్నామని, అందులో భాగంగా విజయవాడ సమీపంలో నెక్కలం గొల్లగూడంలో విశాలమైన భారీ ప్రాజెక్ట్ డైరీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిసిఎంఎంఎఫ్ లిమిటెడ్ అమ్యూల్ మేనేజింగ్ డైరెక్టర్ జయెన్ మెహతా, సబర్ యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్ సుభాష్ చంద్రపటే మార్కెటింగ్ నేషనల్ హెడ్ రాజన్, సౌత్ మార్కెట్ హెడ్ షణ్ముగాన్, విజయవాద మార్కెట్ హెడ్ వాగ్యతో కలిసి డైరీ ప్లాంట్ నిర్మాణం పనులు ప్రారంభించామని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రలలో పాల ఉత్పత్తుల రంగానికి మరింత ఊతం ఇచ్చేందుకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని పేర్కొన్నారు. రైతులకు న్యాయమైన ధరలు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరిశ్రమల అభివృద్ధి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రైతుల అభివృద్ధి మరియు నాణ్యమైన పాల ఉత్పత్తుల తయారీ లక్ష్యంగా ప్లాంట్ను అత్యాధునిక సదుపాయాల నిర్మిస్తున్నామన్నారు. ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి ఇది కీలకంగా మారుతుందని పేర్కొన్నారు. ఆర్థికాభివృద్ధికి ఇది కీలకంగా మారుతుంది” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డెయిరీ రంగ ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, రైతు సంఘాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించడంతో కార్యక్రమ ప్రాంగణం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్లాంట్ పూర్తయిన అనంతరం భారీ స్థాయిలో పాలు మరియు పాల ఉత్పత్తులు 100,000 లీటర్ల ప్రాసెసింగ్ సామర్థ్యంతో కార్యకలాపాలు ప్రారంభించనున్నట్లు సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.

## బీటీ-3 పత్తి విత్తనాల అక్రమ రవాణా భగ్నం

**షామీర్‌పేట్‌లో 100 కిలోల విత్తనాల స్వాధీనం.. ఒకరు అరెస్ట్**



**దశ, శామీర్ పేట:** నిషేధిత బీటీ3 (బీజీ III హెచ్‌పీ వెరైటీ) పత్తి విత్తనాల అక్రమ రవాణా, విక్రయ యత్నాన్ని ఎస్‌వోటీ కంటోన్మెంట్ బృందం భగ్నం చేసింది. విశ్వసనీయ సమాచారం మేరకు వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి షామీర్‌పేట్ పోలీసుల సహకారంతో శనివారం సాయంత్రం ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెం.7 సమీపంలో తనిఖీలు నిర్వహించగా, నిషేధిత విత్తనాలను విక్రయించేందుకు తీసుకెళ్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని

..మిగతా 4వ పేజీలో →

### బాలుడిపై కుక్కల దాడి..

# తీవ్ర గాయాలు



**దశ, హైదరాబాద్:** మీర్ పేట్ టీచర్స్ కాలనీలో దారుణం చోటు చేసుకుంది. వీధి బయట ఆడుకుంటున్న బాలుడిపై ఒక్కసారిగా 10 కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో చిన్నారికి తీవ్ర గాయాలు అయ్యాయి పరిస్థితి విషమంగా ఉంది. సమ్మర్ హాలిడేస్ కోసం సిద్దిపేట నుండి తన పిన్ని ఇంటికి వచ్చిన అద్విక్ అనే చిన్నారిపై సుమారు 10 కుక్కలు ఒక్కసారిగా దాడి చేశాయి.రాత్రి 7:30 నుండి 8:00 గంటల మధ్య ఇంటి సెల్లార్ ప్రాంతంలో చిన్నారి అద్విక్ ఇంటి సెల్లార్లో ఆడుకుంటున్న సమయంలో ఈ దారుణం జరిగింది.గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే బాబును చికిత్స నిమిత్తం కామినేని ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో బాబుకు అవసరమైన మందులు అందుబాటులో లేకపోవడంతో, అత్యవసరంగా నారాయణగూడ నుండి మందులను తెప్పించారు. ప్రస్తుతం బాబు ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు ఇంకా స్పష్టత ఇవ్వలేదు.వేసవి సెలవుల్లో సరదాగా గడుపుదామని వచ్చిన చిన్నారి ఇలా కుక్కల దాడికి గురవ్వడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.

# హైకోర్టును ఆశ్రయించిన భగీరథ్

**మధ్యంతర బెయిల్ కావాలని అభ్యర్థన**





**దశ, హైద్రాబాద్ ప్రతినిధి :** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ హైకోర్టును ఆశ్రయించారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన పోక్సో కేసులో మధ్యంతర బెయిల్ కోరుతూ బండి భగీరథ్ పిటిషన్ దాఖలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు బండి భగీరథ్ కేసుపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేస్తూ డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కేసు సున్నితమైనది కావడంతో మహిళా ఐపీఎస్ అధికారిణి పర్యవేక్షణలో దర్యాప్తు కొనసాగించాలని డీజీపీ నిర్ణయించారు. ఇప్పటికే బాధితురాలి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేయడం జరిగింది. సిట్ ఏర్పాటు నేపథ్యంలో మరోసారి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసే అవకాశం ఉంది. మరోవైపు బండి భగీరథ్ కోసం పోలీసుల గాలింపు కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి అన్ని ఆధారాలను సేకరిస్తున్నామని, నేరం రుజువైతే నిందితుడిని కచ్చితంగా అరెస్ట్ చేస్తామని కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ స్పష్టం చేశారు. ఈనేపథ్యంలో మధ్యంతర బెయిల్ కోరుతూ బగీరథ్ తరపు న్యాయవాది పిటిషన్ దాఖలు చేశారు.

# నీట్ రద్దు..

**త్వరలో పరీక్ష నిర్వహిస్తామన్న ఎన్టీఏ**

**రాజస్థాన్‌లో పేపర్ లీక్ వార్తల దుమారం**

**లీకేజీ ఆరోపణలతో విచారణ కోసం కేసు సీబీఐకి అప్పగింత**

**దశ, న్యూఢిల్లీ:** డెహ్రాడూన్ నుంచి లీకై వాట్సాప్‌లో ఫార్వార్డ్ అయిన పేపర్జాతీయ వైద్య విద్య అర్హత ప్రవేశ పరీక్ష(నీట్ యూజీ) 2026కు సంబంధించిన ప్రశ్నాపత్రం రాజస్థాన్‌లో లీకైనట్లు వచ్చిన వార్తలు దుమారం రేపుతున్నాయి. ఈ ప్రశ్నాపత్రం పలుమార్లు వాట్సాప్‌లో ఫార్వార్డ్ కావడంతో వెలుగులోకి వచ్చింది. ఈ ప్రశ్నాపత్రం ఒకచోట లీక్ అయినప్పటికీ, పలువురికి ఇది చేరుకున్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో మే 3వ తేదీన జరిగిన నీట్ (యూజీ) పరీక్షను రద్దు చేస్తున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) వెల్లడించింది. త్వరలో కొత్త తేదీలను ప్రకటిస్తామని తెలిపింది. ఇటీవలే జరిగిన ఈ పరీక్షకు 22 లక్షలమంది విద్యార్థులు హాజరయ్యారు.నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ ఆరోపణల నేపథ్యంలో, దీనిపై సమగ్ర విచారణ జరిపేందుకు సీబీఐకి అప్పగించాలని ప్రభుత్వం

..మిగతా 4వ పేజీలో →

జ్వాల దశ
నిజం.. నిర్భయంగా..
బుధవారం 13-05-2026
స్టేట్ న్యూస్
WWW.DASHANEWS.COM



# ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

**దశ , హైద్రాబాద్ ;** హైదరాబాద్‌లోని సీఈఓ కార్యాలయం నుంచి, జిల్లా ఎన్నికల అధికారులు (డీఈఓలు), ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్ఓలు)తో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పై చర్చించేందుకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు . భారత ఎన్నికల సంఘం త్వరలో ఎస్ఐఆర్ తేదీలను ప్రకటించనున్నందున, మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, ఈ నెలాఖరులోగా 90 శాతం పురోగతిని సాధించాలని ఆయన కలెక్టర్లు, డీఈఓలను ఆదేశించారు.మ్యాపింగ్ కోసం నివాస సంఘాలు, గేటెడ్ కమ్యూనిటీల సహాయం తీసుకోవాలని రెడ్డి అధికారులను కోరారు. ఈఆర్ఓలు, అసిస్టెంట్ ఈఆర్ఓలు, బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ) సూపర్‌వైజర్, బీఎల్ఓలతో కలిసి ఆయా ప్రాంతాల ప్రతినిధులతో గేటెడ్ కమ్యూనిటీలు, మురికివాడలను సందర్శించాలి . మ్యాపింగ్ దశలో ఓటర్లకు మార్గనిర్దేశం చేసేందుకు ముందుజాగ్రత్త చర్యగా సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన డీఈఓలు, ఈఆర్ఓలు, పర్యవేక్షక అధికారులను కోరారు. తమ నియోజకవర్గాల్లో ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు స్వయం సహాయక బృందాలు, రేషన్ షాపు డీలర్లు, ఉద్యోగ సంఘాలను కూడా భాగస్వాములను చేయాలని రెడ్డి కోరారు. మరణించిన, వలస వెళ్లిన, శాశ్వతంగా తరలివెళ్లిన ఓటర్లపై దృష్టి సారించాలని, ప్రామాణిక కార్యాచరణ విధానం ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రభావవంతమైన నివాసితుల మ్యాపింగ్‌ను ప్రారంభించాలని సీఈఓ కోరారు.

### ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో

# నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**మొదటి పేజీ తరువాయి**

హెచ్చరించారు. గోడౌన్స్ సమస్య ఉన్న ప్రాంతాల్లో అవసరాన్నిబట్టి తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.రైతుబజార్లు,ఫంక్షన్‌హాల్స్‌ను ఎంగేజ్ చేసి ధాన్యాన్ని తరలించాలన్నారు. వెసులుబాటు ఆధారంగా అక్కడినుంచి గోడౌన్స్‌కు తరలించేలా ప్రణాళికలుండాలని తెలిపారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడా రైతులకు ఇబ్బందులు కలగొద్దని తెలిపారు. అవసరమైన చోట పోలీస్ సహాయం తీసుకుని కలెక్టర్లు ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలా చూడాలని సూచించారు. కొనుగోళ్లపై ఎప్పటికప్పుడు సీఎస్‌కు పోర్ట్ పంపించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ధాన్యం లోడింగ్‌లో జాప్యం జరగకుండాస్థానికంగా ఉన్నహమామీలను గుర్తించి వారితో పని చేయించుకోవాలని



రేవంత్ తెలిపారు. ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో లారీల కొరత ఉంటే ట్రాక్టర్లు, ఇతర వాహనాలను వినియోగించాలని సూచించారు. అకాల వర్షాల సమయంలో ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. అకాల వర్షాల సమయంలో నష్టం జరగకుండా శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. వాతావరణ శాఖ సూచనల ఆధారంగా ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేసేందుకు మండల స్థాయిలో ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని సీఎం ఆదేశించారు. వాతావరణ సూచనలను రైతులకు చేరవేసేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి ఐకేపీ సెంటర్‌కు ఒక అధికారిని నియమించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి రైస్ మిల్లు దగ్గర ఒక బాధ్యతాయుతమైన అధికారిని నియమించి పర్యవేక్షించాలన్నారు. మిషన్ మోడ్‌లో పనిచేస్తేనే సమస్యలు వేగంగా పరిష్కారమవుతాయని తెలిపారు. కలెక్టర్లు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తేనే సమస్యలు తలెత్తవని.. ఏ సమస్య వచ్చినా కలెక్టర్లదే బాధ్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు.

# నీట్ రద్దు..

**మొదటి పేజీ తరువాయి**

నిర్ణయించింది. సీబీఐ విచారణకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని, విచారణ సంస్థకు కావాల్సిన అన్ని వివరాలను అందజేస్తామని ఎన్టీఏ తెలిపింది. ఇప్పటికి ఈ ఆరోపణలపై రాజస్థాన్ పోలీసుల స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ (ఎస్ఓజీ) దర్యాప్తు జరుపుతోంది.

లీకైన పేపర్.. ఒకరి నుంచి ఒకరికి ఇలా...!

డెహ్రాడూన్‌లో ఉంటున్న సికార్ వాసి రాకేశ్ మందవారియా నుంచి ఈ పేపర్ బయటకు వచ్చింది. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం, అక్కడి నుంచి కేరళలో ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థికి చేరింది. ఈ ఎంబీబీఎస్ విద్యార్థి రాజస్థాన్‌లోని చురు ప్రాంతానికి చెందినవాడు. కేరళలో చదువుతున్న ఈ రాజస్థాన్ విద్యార్థి దీనిని సికార్ ప్రాంతానికి చెందిన తన స్నేహితులతో మే 1వ తేదీన పంచుకున్నాడు. నీట్ ప్రశ్నాపత్రంలోని ప్రశ్నలతో లీకైనట్లుగా భావిస్తున్న ప్రశ్నలు పోలి ఉండటం అనుమానాలకు తావిస్తోంది.అక్కడి నుంచి ఇది ఒక పేయింగ్ గెస్ట్ వసతి గృహం యజమాని వద్దకు చేరింది. అతడు కూడా దానిని మరికొందరు విద్యార్థులతో పంచుకున్నాడు. వీరంతా ఇతర విద్యార్థులు, కెరీర్ కౌన్సిలర్లతో పంచుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ పేపర్ అలా ఒకరి వద్ద నుంచి మరొకరి వద్దకు వాట్సాప్ ద్వారా వ్యాపించింది. ఈ పేపర్‌ను కొంతమంది ప్రింట్ తీసుకుని ఉండి ఉంటారని అనుమానిస్తున్నారు. ప్రింట్ తీసుకుని ఉంటే అలాంటి వారిని గుర్తించడం కష్టమే అవుతుంది.ఈ పేపర్ లీకేజీ గురించి పేయింగ్ గెస్ట్ వసతి గృహం యజమాని ఫిర్యాదు చేశాడు. అయితే పేపర్ లీక్ గురించి అందరికీ తెలియడంతో దాని నుంచి తాను తప్పించుకోవడానికి ఫిర్యాదు చేసి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ పేపర్ లీక్‌కు సంబంధించి పూర్తి ఆధారాలు, అలాగే ఇది ఎక్కడి నుంచి వచ్చిందనే విషయాలు వెల్లడి కావాల్సి ఉందని జైపూర్ పోలీసు అధికారులు చెబుతున్నారు.ఎస్ఓజీ అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ విశాల్ బన్సల్ మీడియాతో మాట్లాడుతూ, ఆ పేపర్‌లో 400కు పైగా ప్రశ్నలు ఉన్నాయని, వాటిలో సుమారు 120 ప్రశ్నలు నీట్ పరీక్షలో వచ్చినట్లు చెప్పారు. లీకైనట్లుగా భావిస్తున్న పేపర్ నీట్ పరీక్షకు కొన్ని వారాల ముందే విద్యార్థుల వద్ద ఉందని అన్నారు.ఈ ప్రశ్నాపత్రం ఎక్కడి నుంచి లీకైందనే విషయం వెల్లడి కాలేదని తెలిపారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల మొబైల్ ఫోన్‌లలోని వాట్సాప్‌లో కనిపించినట్లు చెప్పారు. ఈ పేపర్ లీకేజీ ఆరోపణలకు సంబంధించి ఇప్పటి వరకు 20 మందికి పైగా వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. అదుపులోకి తీసుకున్న వారిలో విద్యార్థులు, కెరీర్ కౌన్సిలర్లు ఉన్నట్లు తెలిపారు.విద్యార్థుల ప్రయోజనాలు, జాతీయ పరీక్షా వ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని కాపాడేందుకు మరోసారి పరీక్ష నిర్వహించాలని నిర్ణయించినట్లు ఎన్టీఏ వెల్లడించింది. కొత్త పరీక్ష కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపింది. పరీక్ష తేదీలను నిర్ణయించిన తర్వాత అడ్మిట్ కార్డులను విడుదల చేస్తామని తెలిపింది.

### నేపాలీ పనిమనుషులతో

# జాగ్రత్త

**దశ, హైదరాబాద్:** మాజీ ఐపీఎస్ భార్య హత్య , దోపిడీ కేసు తరువాత హైదరాబాద్ పోలీసులు కీలక ప్రకటన చేసారు.నేపాలీ పని మనుషులను ఇంట్లో పెట్టుకొనే వారు అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు. నేపాలీలు పనిమనుషులుగా పని చేస్తున్న ఇళ్లకు నోటీసులు ఇచ్చారు. నేపాలీల వ్యక్తిగత వివరాలు, వారి ఫోటోలు, ఎవరి ద్వారా వచ్చి పనిలో చేరారు అనేది. పూర్తి వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్ లో అందజేసి, వెరైఫికేషన్ చేయించుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేసారు. జూబ్లీహిల్స్ , బంజారాహిల్స్ , మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గంలో ప్రముఖులు, ధనవంతుల ఇళ్లలో నేపాలీలు పని చేస్తున్నారు.

### బినామీ పేరుతో లిక్కర్ షాపుల్లో

# భారీ కుంభకోణం

**మొదటి పేజీ తరువాయి**

నడుపుతున్నట్లుగా గుర్తించింది. మేడ్చల్‌లో 17 రిజర్వ్డ్ లైసెన్స్ లిక్కర్ షాపుల్లో 14 షాపు ఓనర్ల ఆదాయం రూ.10 లక్షలు కంటే తక్కువ ఉన్నట్లు ఐటీ శాఖ గుర్తించింది. అలాగే యాదాద్రిలో 29 షాపుల్లో 21 ఎస్సీలకు బదులు థర్డ్ పార్టీ వ్యక్తులే కార్యకలాపాలు సాగిస్తున్నట్లు ఐటీ శాఖ దర్యాప్తులో బహిర్గతమైంది. రూ. లక్షల్లో ఉన్న లైసెన్స్ ఫీజులు చెల్లించి ఈ మద్యం షాపులు దక్కించుకోవడంతో ఐటీ శాఖ సందేహించింది. హైదరాబాద్‌లో లిక్కర్ షాపు పేరుతో నడుస్తున్న బినామీ బిజినెస్‌ను ఐటీ శాఖ సోమవారం గుట్టు రట్టు చేసింది. చందానగర్‌లో శ్రీ భవానీ వైన్స్‌లో ఐటీ శాఖ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఈ షాపు బినామీ పేరుతో నడుస్తున్నట్లు వారు గుర్తించారు. ఎస్సీ రిజర్వేషన్ కోటాలో సురేష్ అనే వ్యక్తి ఈ లిక్కర్ షాపు దక్కించుకున్నాడు. అతడు.. తన ఆదాయాన్ని రూ.4 నుంచి రూ.5 లక్షలు చూపి.. లిక్కర్ లైసెన్స్ ఫీజు రూ.21 లక్షలు చెల్లించాడు. అయితే ఒక్క నెలలోనే ఈ షాపు రూ. 4.3 కోట్లు ఆదాయాన్ని రాబట్టింది. దీంతో రంగంలోకి దిగిన ఐటీ శాఖ సోదాలు చేపట్టింది. ఈ వ్యవహారంలో ప్రైవేట్ వ్యక్తులకు సురేష్ బినామీగా ఉన్నట్టు గుర్తించింది. కేవలం పేరు మాత్రమే సురేష్‌దిగా ఉన్నా..అతడికి ఎలాంటి సంబంధం లేకుండా లావాదేవీలు జరిగినట్లు ఐటీ శాఖ గుర్తించింది. దీంతో ఈ వైన్ షాపును బినామీ ప్రొహిబిషన్ యాక్ట్ కింద ఐటీ అధికారులు సీజ్ చేసిన సంగతి తెలిసిందే.

# నేపాలి కల్పన మామూలు లేడీ కాదు..

**దశ, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో జూబ్లీహిల్స్ ప్రాంతంలో ప్రశాసన్ నగర్ అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉంటుంది. ఇంతటి భద్రత ఉండే ప్రాంతంలో విశ్రాంత ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రే భార్య తనూజ (60) ఇటీవల ప్రాణాలు కోల్పోయారు. ఆమెను దారుణంగా అంతం చేశారు. ఈ ఘటనలో నిందితుల కోసం పోలీసులు విపరీతంగా శ్రమిస్తున్నారు. ఈ ఘటన గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత దాన్ని పోలీసులు ఇప్పటికే ఒక అంచనాకొచ్చారు. ఆమె అత్యంత కఠినమైన పరిస్థితుల్లో ప్రాణం కోల్పోయారని పోలీసులు పేర్కొన్నారు. పోస్ట్ మార్టం నివేదికలో కూడా ఇదే తేలింది.ప్రశాసన్ నగర్ లో భద్రత చాలా కట్టు దిట్టంగా ఉంటుంది. పోలీసులు కూడా నిత్యం గస్తీ కాస్తూనే ఉంటారు. అయినప్పటికీ ఈ ఘటన ఎందుకు జరిగిందనేది అర్థం కావడం లేదు. ఈ ఘటన జరిగిన తర్వాత పోలీసులు దాదాపు 200కు పైగా సిసి టీవీల కేమెరాల ఫుటేజీ పరిశీలించారు. అంతేకాదు కొంతమంది పోలీసులు శుక్రవారం సాయంత్రం నేపాల్ వెళ్లినట్టు తెలుస్తోంది.ఈ ఘటనలో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న కల్పన, మరో ఇద్దరు జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఆటోలో ఎక్కారని..



వారు నాంపల్లి ప్రాంతంలో దిగినట్టు ఆధారాలు లభించాయి.. వారు నాగ్ పూర్ ప్రాంతానికి వెళ్లి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆ ప్రాంతానికి వెళ్లడానికి వారు తెలంగాణ ఎక్స్‌ప్రెస్ ఎక్కినట్టు తెలుస్తోంది. వి నేపథ్యంలో పోలీసులు ముందుగానే అక్కడికి వెళ్లారు. రైలు భోగిలలో విస్తృతంగా తనిఖీలు చేశారు. అయినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. పోలీసులను తప్పు దోవ పట్టించేందుకు ఈ ఘటనకు పాల్పడిన వారు మధ్యలోనే దిగి ఉంటారని తెలుస్తోంది. కల్పన నేపాల్ దేశానికి చెందిన యువతి. ఈమెకు డబ్బు పిచ్చి చాలా ఎక్కువ. పైగా విశ్రాంత ఐపీఎస్ అధికారి ఇంట్లో డబ్బు బాగా ఉంటుందని ఒక అంచనాకొచ్చింది. పైగా ఈమె వెనుక ఒక ముఠా కూడా ఉంది. కొద్దిరోజుల క్రితం విశ్రాంత ఐపీఎస్ అధికారి వినయ్ ఇంట్లో పని మనుషులు కావాలని తెలిసింది. దీంతో ఆ ముఠా మనుషులు రంగంలోకి దిగారు. విశ్రాంత ఐపీఎస్ అధికారితో మాట్లాడారు. కల్పన మీ ఇంట్లో పని చేసేందుకు వస్తుందని చెప్పారు. దానికి ఆయన ఒప్పుకున్నారు. అప్పటినుంచి కల్పన వినయ్ ఇంట్లో పని చేస్తోంది. వినయ్ ఈమెను ఇంట్లో మనిషి లాగా నమ్మారు. పైగా ఆయన భార్యకు ఆరోగ్యం అంతంత మాత్రమే. పిల్లలు వేరే ప్రాంతాలలో స్థిరపడ్డారు.. ఇటీవల వినయ్ ఆరోగ్యం సరిగా లేకపోతే బెంగళూరు వెళ్లారు. దానికంటే ముందు కల్పన ఇంట్లో మనిషిలాగా మెదిలిపోయింది. వినయ్ డబ్బులు పెట్టేది.. బంగారం దాచేది చూసింది. వినయ్ బెంగళూరు వెళ్ళిపోగానే ఆ ముఠా సభ్యులు ప్రణాళికను కల్పన చెప్పారు. కల్పన వారు చెప్పినట్టుగానే రంగంలోకి దిగింది. కొంతమంది వ్యక్తులతో కలిసి వినయ్ భార్యను అంతం చేసింది. ఇంతటి దారుణానికి పాల్పడేందుకు ప్రధాన కారణం డబ్బు, బంగారమే.. ఈ కేసులో ఇప్పటికే పోలీసులు చాలా వరకు ఆధారాలు సేకరించారు. త్వరలోనే కల్పన, ఆమె వెనుక ఉన్న ముఠా సభ్యులను పట్టుకుంటామని చెబుతున్నారు. కల్పనతో అత్యంత చనువుగా ఉన్న మహిళలను పోలీసులు విచారించారు.. వినయ్ కి ఆరోగ్యం సరిగా లేకపోవడంతో చికిత్స కోసం బెంగళూరు వెళ్లారు. ఆయన వెళ్లిన తర్వాత కల్పన ఈ దారుణానికి పాల్పడింది. దానికంటే ముందు ఫోన్లో ఎక్కువసేపు మాట్లాడింది. సిసి కెమెరాలు మొత్తం రికార్డు అయ్యాయి. ఈ ఘటన జరిగిన ప్రాంతంలో పోలీసులకు ఒక ఫోన్ లభించింది. అందులో ఉన్న నంబర్ల ఆధారంగా పోలీసులు వివరాలను సేకరిస్తున్నారు. ఈ దారుణానికి పాల్పడింది ముగ్గురా లేదా నలుగురా అనేది తెలసి ఉంది. కల్పన మామూలు లేడీ కాదని.. ముందుగానే ఒక పథకం ప్రకారం ఇంట్లో పనిమనిషిగా చేరిందని.. ఆ తర్వాత మొత్తం దోచుకుని పోయిందని పోలీసులు చెబుతున్నారు. అయితే ఆమెకు ఈ ఆదేశాలు మొత్తం బయట నుంచి వచ్చాయని.. ఆమె వెనుక ఉన్న ఆ వ్యక్తులు ఎవరో త్వరలోనే బయట పెడతామని తెలంగాణ పోలీసులు చెబుతున్నారు.

## బీటీ-3 పత్తి విత్తనాల అక్రమ రవాణా భగ్నం

**మొదటి పేజీ తరువాయి**

గుంటూరు జిల్లా చెబ్రోలు గ్రామానికి చెందిన దాసరి శ్రీనివాసరావు (58) వద్ద రెండు సంచుల్లో మొత్తం 100 కిలోల బీటీ3 పత్తి విత్తనాలు లభ్యమయ్యాయి. ఒక్కో సంచిలో 50 కిలోల చొప్పున విత్తనాలు ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. విచారణలో భాగంగా నిందితుడు, తన సహచరుడు దాసరి సూరిబాబుతో కలిసి అన్నమయ్య జిల్లా మదనపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసరావు వద్ద తక్కువ ధరకే విత్తనాలు కొనుగోలు చేసి, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో రైతులు, ఎరువుల దుకాణాలకు అధిక ధరలకు విక్రయించాలని యత్నించినట్లు వెల్లడించినట్టు పోలీసులు తెలిపారు.

## 'జైల్ మ్యూజియం', 'ఫీల్ ది జైల్' ప్రారంభం

**మొదటి పేజీ తరువాయి**

అవగాహన కల్పించడానికి ఉపయోగపడనుంది. 'ఫీల్ ది జైల్' బ్యారక్ ద్వారా సాధారణ ప్రజలు ఒకరోజు జైలు జీవితాన్ని అనుభవించేలా జైలు అధికారులు అవకాశం కల్పించారు. ఫీజు చెల్లించి రిజర్వేషన్ చేసుకున్నవారు జైలు రూల్స్ ప్రకారం ఒక రోజు బ్యారక్‌లో ఉండి, జైలు ఆహారం, రొటీన్ కార్యకలాపాలు, శిక్షల వాతావరణాన్ని అనుభవించవచ్చు. ఇది జైలు జీవితం ఎంత కష్టమో అర్థం చేసుకోవడానికి సహాయపడుతుందని అధికారులు తెలిపారు.

## యువకుడి హత్య కేసును ఛేదించిన బాలాపూర్ పోలీసులు

### ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు

**దశ, రంగారెడ్డి:** హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన యువకుడి హత్య కేసును పోలీసులు కేవలం 12 గంటల్లో ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆదిభట్ల ఏసీపీ ప్రదీప్ కుమార్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. ఉస్మాన్ నగర్ ప్రాంతంలో అదిత్ పాండే @ భజరంగ్ (24) అనే యువకుడిని పాత కక్షల నేపథ్యంలో దారుణంగా హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితులు మృతుడిని మద్యం తాగుదామని నమ్మబలికి పిలిపించి, అనంతరం అతనిపై ఇనుప రాడ్లు, రాళ్లతో దాడి చేసి హత్య చేసినట్లు విచారణలో వెల్లడైనట్లు తెలిపారు. ఈ కేసులో A1 సయ్యద్ ఇఫ్తేఖార్(25),A2 మహమ్మద్ సాహిల్(20),A3 అబ్దుల్లా బిన్ అమీర్(20) లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితులకు గతంలో వెహికల్ సీజ్ వ్యవహారంలో పరిచయం ఏర్పడినట్లు, అదే తర్వాత పాత కక్షలకు దారితీసి హత్యకు కారణమైనట్లు పోలీసులు తెలిపారు. సంఘటన అనంతరం ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టిన బాలాపూర్ పోలీసులు సాంకేతిక ఆధారాల సహాయంతో 12 గంటల్లోనే నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు ఏసీపీ తెలిపారు. అదేవిధంగా ముగ్గురు నిందితులపై డ్రగ్స్ టెస్టులు నిర్వహించగా వారికి పాజిటివ్ రావడంతో NDPS యాక్ట్ కింద కూడా అదనపు కేసులు నమోదు చేసినట్లు ఏసీపీ ప్రదీప్ కుమార్ రెడ్డి తెలిపారు.

## చోట్ల చైన్ స్నాచింగ్స్.. భయాందోళనలో ప్రజలు

**దశ, వరంగల్ :** జిల్లాలో చైన్ స్నాచర్లు, పోకిరీల రెచ్చిపోతున్నారు. సోమవారం రాత్రి మూడు చోట్ల చైన్ స్నాచింగ్ సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఒక మగవ్యక్తితో సహా ఇద్దరు మహిళల మెడలో బంగారు గొలుసులను దొంగలు తెంచుకెళ్లారు. ఈ సంఘటనలు స్థానికులను తీవ్ర భయాందోళనకు గురిచేస్తున్నాయి. వరంగల్ మిల్స్ కాలనీలో పోకిరీలు హంగామా సృష్టించారు. రాత్రి సమయంలో కొందరు యువకులు బైక్‌లపై తిరుగుతూ ప్రజలను భయపెడుతున్నట్లు తెలుస్తోంది. కాలనీలోని ఓ టీ స్టాల్ యజమానిపై పోకిరీలు ద్దాడి చేశారు. దాడిలో టీ స్టాల్ యజమాని తీవ్రంగా గాయపడ్డాడని, అతన్ని స్థానికులు ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. నగరంలో పోలీసు పెట్రోలింగ్ పూర్తిగా కనిపించడం లేదని ప్రజలు తీవ్రంగా విమర్శలు గుప్పిస్తున్నారు. రాత్రి సమయంలో మహిళలు, వృద్ధులు ఒంటరిగా బయటకు రావడానికి భయపడుతున్న పరిస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు.

## మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ గా గద్వాల విజయలక్ష్మి..

**దశ, హైదరాబాద్,:** తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా గద్వాల్ విజయలక్ష్మి, ఇతర సభ్యుల నియామకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ మహిళా కమిషన్ చట్టం, 1998 ప్రకారం.. చైర్‌పర్సన్‌తో పాటు మరో ఆరుగురు సభ్యులను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు G.O.Rt. No. 637 (మే 11న) ఉత్తర్వులు జారీ చేశారు.



హైదరాబాద్ మాజీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని తెలంగాణ మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నియమిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ కమిషన్‌లో వివిధ రంగాలకు చెందిన మహిళలకు సభ్యులుగా అవకాశం కల్పించారు. తెలంగాణ అమరవీరుడు శ్రీకాంతాచారి తల్లి కాసోజు శంకరమ్మకు కమిషన్ సభ్యురాలిగా అవకాశం కల్పించారు.

మహిళా కమిషన్ చైర్ పర్సన్, సభ్యుల నియామక వివరాలు..

చైర్‌పర్సన్: గద్వాల్ విజయలక్ష్మి, సభ్యురాలు: కాసోజు శంకరమ్మ

సభ్యురాలు: చిత్యాల శ్వేత, సభ్యురాలు: శశికళ యాదవ రెడ్డి

సభ్యురాలు: సదా లక్ష్మి, సభ్యురాలు: ఎన్. రాధా బాయి

సభ్యురాలు: ఉజ్మా ఆషాయ్ షాకిరా, మహిళల భద్రత, హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమం దిశగా ఈ కొత్త కమిషన్ సమర్థవంతంగా పనిచేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ నియామకాలపై స్పందించిన చైర్‌పర్సన్, సభ్యులు, తమపై నమ్మకం ఉంచిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. 2020లో ఏర్పాటైన మహిళా కమిషన్‌కు చైర్‌పర్సన్‌గా నియమితులైన సునీతా లక్ష్మారెడ్డి.. 2023లో ఎమ్మెల్యేగా గెలుపొందడంతో కమిషన్ పదవికి రాజీనామా చేశారు. 2024 జులైలో నేరెళ్ల శారదకు మహిళా కమిషన్ చైర్ పర్సన్‌గా నియమించారు. అయితే కమిషన్ పదవీకాలం ఈ ఏడాది జనవరిలో ముగియడంతో గద్వాల్ విజయలక్ష్మి చైర్‌పర్సన్‌గా రేవంత్ ప్రభుత్వం కొత్త మహిళా కమిషన్‌ను ఏర్పాటు చేసింది.